Edit with WPS Office

# తగ్గుతున్న లాభాల రేటుపై మరికొంత వివరణ

(తులికా ప్రచురణ సంస్థ వారి వెంకటేష్ ఆత్రేయ గారి పుస్తకం "మార్క్సిష్టు రాజకీయ అర్ధ శాస్త్రం 13వ అధ్యాయం నుండి )

అనువాదం: యార్లగడ్డ వెంకట రావు

లాభాల రేటు క్షీణించే ధోరణి యొక్క సూత్రాన్ని, లాభాల రేటు తగ్గడానికి కారణభూతమైన ఇతరశక్తులనుండి తప్పక వేరుచేసి చూడాలని మనం ఇంతకుముందు గుర్తించాము. ప్రత్యేకించి, సంచిత రేటు గణనీయంగా పెరగడం ద్వారా వేతనాల తాత్కాలిక పెరుగుదల, లాభాల రేటులో అటువంటి (తాత్కాలిక) క్షీణతకు ఒక ముఖ్యమైన వనరు. పెట్టుబడి మొదటి సంపుటిలో ఈ అంశాన్ని కొంత సుదీర్ఘంగా (మార్క్స్) పరిశీలిస్తాడు. అతనిలా ఎత్తి చూపాడు : కొన్ని( ప్రత్యేక) పరిస్థితులలో "... సంచిత స్థాయి అకస్మాత్తుగా విస్తరించబడుతుంది... కార్మికుల డిమాండు సరఫరాను మించి ఉండవచ్చు, అందువల్ల వేతనాలు పెరగవచ్చు." కానీ ఇది లాభాల రేటు క్షీణతకు దారితీసినా అటువంటి క్షీణత తాత్కాలిక దృగ్విషయమౌతుంది. లాభదాయకతకు ముప్పు వచ్చిన వెంటనే పెట్టుబడి పోగుబడడం మందగిస్తుంది. ఇంకా ఎక్కువగా, అధికవేతనాలను ఎదుర్కొంటున్న పెట్టుబడిదారుడు, యాంత్రీకరణ మరియు ఇతర శ్రమ తగ్గించే పరికరాలను ఆశ్రయిస్తాడు. ఈ రెండు పరిణామాలూ వేతనాలను తగ్గించడానికి, లాభాల రేటును పునరుద్ధరించడానికి ఉపయోగపడతాయి. "పెట్టుబడిదారీ ఉత్పత్తి ప్రక్రియ యొక్క యంత్రాంగాలు తాత్కాలికంగా సృష్టించిన చాలా అడ్డంకులను తొలగిస్తాయి. మూలధనం యొక్క స్వీయ-విస్తరణ అవసరాలకు అనుగుణమైన స్థాయికి శ్రమ ధర మళ్ళీ పడిపోతుంది." మార్క్స్ ఇక్కడ పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం యొక్క మూల సూత్రం లేదా ధోరణితో కాక, స్పష్టంగా స్వల్పకాలంతో వ్యవహరిస్తున్నాడు. అతని చర్చ యొక్క భావం, ఈ ప్రక్రియ (లాభాల రేటులో తాత్కాలిక క్షీణత) స్వీయ దిద్దుబాటు చర్యే కాక దానిని త్వరితంగా చేస్తుంది అని సూచిస్తున్నది. వేతనాల పెరుగుదలతో ముడిపడి ఉన్న లాభాల రేటు క్షీణించడం క్షణికావేశంలో అధిక సంచిత (మూలధనం పోగుబడే) రేటు ద్వారా తీసుకువచ్చిన స్వల్పకాలిక వ్యాపార చక్రం యొక్కపెరుగుదల దశముగింపును తెలియజేస్తుందే కానీ పెట్టుబడిదారీ విధానం యొక్క ఆర్థిక సంక్షోభానికి ఖచ్చితంగా ప్రాతినిధ్యం వహించదు. మూలధనం యొక్క సహజ కూర్పులో పెరుగుదల కారణంగా వచ్చిన లాభాల రేటు తగ్గే ధోరణి, కార్మిక ఉత్పాదకత పెరుగుదల ద్వారా తగినంతగా భర్తీ కాదనేది పూర్తిగా వేరే విషయం. ఉత్పత్తి శక్తుల అభివృద్ధిలో పెట్టుబడిదారీ క్రమంలో స్వాభావికంగా ఉన్న ప్రాధమిక వైరుధ్యాన్ని అటువంటి క్షీణించే ధోరణి వ్యక్తపరుస్తుంది.

లాభాల రేటు పడిపోయే ధోరణిని సూచించే ఈ సూత్రం ఎలా పనిచేస్తుంది? లాభాల రేటు యొక్క "ఐహిక క్షీణతగా" చాలా మంది దీనిని వివరించారు. అంటే, లాభాల రేటు ఒక చారిత్రక కాలంలో క్రమేణా క్రమంగా మరియు నిరంతరం క్షీణిస్తుందని చెప్పడం. అటువంటి వివరణ ఆధారంగా, తగినంత కాలం పాటు మూలధనంపై లాభాల రేటును వివిధ (పాయింట్ల వద్ద) సందర్భాలలో లెక్కించడం ద్వారా ఈ సూత్రాన్ని నిరూపించడానికి లేదా ఖండించడానికి అనుభవపూర్వకంగా ప్రయత్నాలు జరిగాయి. ఆ సూత్ర వివరణ యొక్క ప్రామాణికతను లేదా ఇతర విషయాలను అటుంచి, వ్యాపార సంబంధ డేటా నుంచి మార్క్సిస్టు భావనకు ఏదో కొంత దగ్గరగా మొత్తం సామాజిక మూలధనంపై సగటు లాభాలను లెక్కించడంలో ఉన్న ప్రమాదాలు చాలా ఉన్నాయి. ఈ వాస్తవం అటువంటి ప్రయత్నంలో ఫలితాలను ఆ సూత్రానికి రుజువనో మరో విధంగానో వెల్లడించడంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తుంది. అయినప్పటికీ, మరింత ముఖ్యంగా ఆ వ్యాఖ్యానం కూడా ప్రశ్నార్థకంగా కనిపిస్తున్నది. అ సూత్రం పై మార్క్స్ యొక్క చర్చను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే లాభాల రేటు క్షీణించే ధోరణి నియమిత కాలంలో సంభవించే ఆర్థిక సంక్షోభాల ద్వారా తనను తాను వ్యక్తపరుస్తుంది, మరియు క్రమంగా తిరగబడుతుంది. ఈ క్రింది విధంగా సుమారుగా వివరించవచ్చునని ఆ చిత్రం తనకు తానుగా సూచిస్తున్నది.

దీర్ఘకాలిక పెట్టుబడిదారీ విస్తరణ ప్రక్రియ కొంత కాలం పురోగతిలో ఉంటే యాంత్రీకరణ ద్వారా ఉత్పాదక శక్తులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి, అంటే సహజ మూలధనం యొక్క కూర్పు పెరుగుతున్నది. కొత్త మరియు 'ముమ్మర మూలధనం అవసరమయ్యే' ఈ ప్రక్రియకు అవసరమైన పెట్టుబడులను కనీసం ఈ మూడు కారణాలవలన పెట్టుబడిదారులు పెడుతున్నారు: (i) పెట్టుబడిదారీ పోటీకి ఇది అవసరం; (ii) ప్రారంభంలో అధికంగా అందుబాటులో ఉన్న అదనపు కార్మికుల సంఖ్య క్రమ

Edit with WPS Office

క్రమంగా తగ్గి పోవడంతో వేతనాలు పెరగడం ప్రారంభమౌతుంది; (iii) అదనపు విలువను గ్రహించే పరిస్థితులు – అంటే ఉత్పత్తి చేసిన సరకులను వాటి ఉత్పత్తి ధరల వద్ద లేదా కొంచెం దగ్గరగా అమ్మడానికి పరిస్థితులు – అనుకూలంగా ఉండడం, మరియు అలాగే కొనసాగుతుందని పెట్టుబడిదారీ వర్గం భావించడం. కానీ, పైన పేర్కొన్న శక్తుల కారణంగా పెట్టుబడిదారులు పెట్టిన పెట్టుబడులు ముందుగానో లేదా తరువాతో కార్మికుల ఉత్పాదకతలో సంపూర్ణ పెరుగుదలను ఇవ్వవు. తుదకు పెట్టుబడిదారీ విధానంలో చేసిన సాంకేతిక మార్పులు సామాజిక ప్రయోజన ప్రణాళికలో చేసినవి కాదు,కానీ అసమాన పెట్టుబడిదారులు వ్యక్తిగతంగా తీసుకున్న నిర్ణయాలు. అందువలన, సామాజిక శ్రమ యొక్క ఉత్పాదకత మొత్తం పెరుగుదల, సాంకేతిక మార్పులను తీసుకురావడానికి ఖర్చు చేసిన పెట్టుబడులకు లాభదాయకంగా ఉంటుందని ఎటువంటి హామీ లేదు. దీనికి విరుద్ధంగా, పైన పేర్కొన్న విధంగా, దీర్ఘకాలిక పెట్టుబడిదారీ విస్తరణ దశలో ఉత్పాదకత పెరుగుదల తగినంతగా లేని కారణంగా సాధారణంగా లాభం రేటు పడిపోయే సందర్భం ఒకటి వస్తుంది.

ఈ లాభాల రేటులో క్షీణతే కొత్త పెట్టుబడులు రావడాన్ని తగ్గించడానికి, మరియు ఇప్పటికే పెట్టిన పెట్టుబడులకు కొంత నష్టం రావడానికి దారితీస్తుంది. మార్క్స్ ఎత్తి చూపినట్లు పెట్టుబడి దారులమధ్య పోటీ తీవ్రమౌతుంది:

"అన్నీ బాగా సాగుతున్నంతకాలం పెట్టుబడిదారీ వర్గ సోదరభావ వ్యాప్తిపై పోటీ ప్రభావం చూపుతుంది... తద్వారా ప్రతి పెట్టుబడిదారుడూ తన పెట్టుబడి పరిమాణానికి తగిన నిష్పత్తిలో ఉమ్మడి దోపిడీలో తన వాటా పొందుతాడు. కానీ అది ఇకపై లాభాలు పంచుకునే ప్రశ్నే కానప్పుడు, నష్టాలూ పంచుకోవలసి వచ్చినప్పుడు, ప్రతి ఒక్కరూ తన వాటా నష్టాన్ని కనిష్టానికి తగ్గించుకోడానికి, మరొకరిపై దానిని తోసివేయడానికి ప్రయత్నిస్తారు."

ఈ వివాదం ఎలా పరిష్కరించడం జరిగింది? సాధారణ పెట్టుబడిదారీ వ్యాపార పరిస్థితులను (అంటే తగినంత లాభాల రేటును) ఎలా పునరుద్ధరించారు? సంక్షోభం ప్రారంభమవడంతో సాధారణ స్థితిని పునరుద్ధరించే అనేక పరిణామాలు జరుగుతాయి: ఇప్పుడు ఉనికిలో ఉన్న అనేక సంస్థలు మూతపడతాయి, తద్వారా సామాజిక మూలధనంలో కొంత భాగం పనిచేయడం మానేస్తుంది. నిష్క్రియా మూలధనం దాని విలువను కోల్పోతుంది, పాక్షికంగా అరుగుదల ద్వారా, కానీ ఎక్కువగా పని లేకుండా ఉండి లాభం ఇవ్వలేని స్థితిలో ఉంటుంది. పెట్టుబడి భౌతికమైన ఉత్పత్తి సాధనం కాని పెట్టుబడి, కేవలం భవిష్యత్తులో లాభాలను కోరే రూపం (ఊహించిన ఉత్పత్తి మొదలైన వాటిపై ప్రోనోటు) సాధారణ లాభాల రేటు (అందువలన ఆశించిన లాభం రేటు) పడిపోగానే దాని విలువలో చాలా భాగం కోల్పోతుంది.

ధరలు తగ్గిపోవడం ప్రారంభమవుతుంది,మరియు చాలా సందర్భాలలో అసాధారణంగా తగ్గిపోతాయి, తద్వారా సమాజంలోని వస్తువుల మూలధనం విలువ మొత్తంగా కూడా క్షీణిస్తుంది. 'వస్తువుల ధర తగ్గుముఖం పట్టడంతో స్థిర మరియు చలామణి లో ఉన్న మూలధనం యొక్క మూల విలువ క్షీణిస్తుంది. సంక్షోభం ప్రారంభమైనందున సాధారణ ధర సంబంధాలకు భంగం కలిగి, మూల ధనం యొక్క పునరుత్పత్తి ప్రక్రియతో జోక్యం చేసుకుంటుంది మరియు నిలిపివేస్తుంది. వారు విక్రయించే వస్తువుల యొక్క ధరల క్షీణత కారణంగా పెట్టుబడి పెట్టిన మూలధనాన్ని తిరిగి పొందలేకపోతున్న పెట్టుబడిదారులు, మునుపటి మాదిరిగా అదేస్థాయిలో తమ పెట్టుబడులను స్పష్టంగా ఉత్పత్తి సాధనాలుగా తిరిగి మార్చలేరు. ఇంకా వివిధ ఉత్పత్తి సాధనాలలో ఇమిడిఉన్న వారి ప్రస్తుత మూలధనం కూడా పెద్ద మొత్తంలో తన విలువను కోల్పోతుంది. చాలా మంది పెట్టుబడిదారులు తమ అప్పులను తిరిగి చెల్లించలేకపోవడంతో వరస దివాలాలు చోటుచేసుకుంటాయి. రుణ వ్యవస్థ కుప్ప కూలుతుంది. ఇంతలో, మూలధన విలువలు క్షీణించడం మరియు దివాలా అలలు లక్షలాది మంది కార్మికులను పనినుండి తొలగించదానికి దారి తీస్తాయి.

వీటన్నిటి యొక్క నికర ప్రభావం, మూలధన నిల్వల యొక్క మొత్తం విలువ పడిపోవడం, ఉత్పత్తి సాధనాలను (సంక్షోభం కొంత కాలం అమలులో ఉన్న తరువాత) అత్యవసరంగా మార్చడం మరియు వేతనాలను తగ్గించడం. ఈ విధంగా లాభాల రేటు పెంచబడుతుంది, సంక్షోభానికి పూర్వపు స్థాయికి పునరుద్ధరించ బడుతుంది.

ప్రభావంలో , "... ఉత్పత్తి స్తబ్ధత పెట్టుబడిదారీ పరిమితులలో ఉత్పత్తి యొక్క తదుపరి విస్తరణకు సిద్ధం చేస్తుంది".

Edit with WPS Office

ఈ విధంగా ఇది స్పష్టమే (a) లాభాల రేటు తగ్గే ధోరణిని పెట్టుబడిదారీ సంక్షోభాలకు మూలంగా మార్క్స్ చూశాడు (b) లాభాల రేటు పునరుద్ధరణకు మరియు పునరుద్ధరించిన పెట్టుబడి విస్తరణకు సంక్షోభాలను సాధనాలుగా మార్క్స్ చూశాడు.

*****

Edit with WPS Office

# More on The Falling Rate of Profit

(From Chapter 13 of my book Marxian Political Economy (Tulika Pubishers))

We had noted last time that the law of the tendency for the rate of profit to decline must be distinguished from other forces that may cause the rate of profit to fall. In particular, a temporary rise in wages brought about by a sharp increase in the rate of accumulation is one important source of such a (transitory) decline in the rate of profit. Marx examines this case at some length in Volume I of Capital. He points out that under certain conditions, ". . .the scale of accumulation may be suddenly extended . ...the demand for labourers may exceed the supply, and, therefore, wages may rise."' But while this may lead to a decline in the rate of profit, such a decline will be a rather temporary phenomenon. For accumulation will slacken as soon as profitability is seriously threatened. What is more, the capitalists facing higher wages, will resort to mechanization and other labour-saving devices. Both these developments serve to push wages down and restore the rate of profit. "The mechanisms of the process of capitalist production removes the very obstacles that it temporarily creates. The price of labour falls again to a level corresponding with the needs of the self-expansion of capital."' Clearly Marx is here dealing with 'the short run' and not with a fundamental law or tendencv of capitalist production. The tenor of his discussion suggests that the process (of a temporary decline in the rate of profit) is self correcting, and rather quickly at that. The decline in the profit rate associated with a spurt in wages brought about by a momentarily high rate of accumulation can spell the end of the upswing phase of a short term business cycle, but certainly does not represent an economic crisis of capitalism. The tendency for the rate of profit to decline, on account of the growth in the organic composition of capital, not sufficiently compensated by the growth of labour productivity, is however, an altogether different matter. Such a tendency to decline expresses a fundamental contradiction inherent in the capitalist development of productive forces.

How does this 'law' of the tendency for the rate of profit to fall operate? Many have interpreted the law to mean a "secular decline" of' the rate of profit. That is to say, the rate of profit would show a gradual and continuous decline over historical time. On the basis of such an interpretation, attempts have been made to verify or to 'disprove' the law empirically by computing rate of profit on capital at various points in time over a sufficiently long period. Apart from the validity or other wise of such an interpretation of the law, the pitfalls involved in computing from business data something closely resembling the Marxian conception of the average rate of profit on social capital as a whole are many. This fact in itself would suggest that one has to be extremely wary of treating the results of such excercises as 'proof' or otherwise of the law. More importantly, however, the interpretation itself seems questionable. A careful reading of Marx's discussion of the law suggests rather that the tendency for the rate of profit to decline expresses itself in and is in turn stemmed and reversed through periodic economic crises. The picture that suggests itself may be roughly outlined as follows.

When a process of long term capitalist expansion has been in progress for some time, productive forces are developing rapidly, through re-mechanisation that is, increasing organic composition of capital. The investments in new and rnore

Edit with WPS Office

"capital intensive" methods of production required for this process are made by capitalists for at least three reasons: (i) Capitalist competition necessitates it; (ii) With gradual depletion of the initially large reserve army of labour, wages begin to rise, thus inducing capitalists to mechanise. (iii) The conditions of realization of surplus value - that is of selling commodities produced at or around their prices of production - are favourable, and are expected by the capitalist class to remain so. But sooner or later, the investments that capitalists are compelled to make on account of the above forces do not yield a commensurate increase in the productivity of labour. After all, technological changes under capitalism are not socially planned, but are the products of disparate individual decisions of the capitalists. As such, there is no guarantee at all that the overall increase in productivity of social labour will be such as to render the investments expended in bringing about the technological changes profitable. On the contrary, as noted above, there generally occurs a point in the phase of long-term capitalist expansion when the rate of profit tends to drop due to an insufficient increase of productivity.

This very decline of the rate of profit would lead to reduction in fresh investment and to some losses on already committed investments. The competition among capitalists would intensify, as Marx points out:

“So long as things go well, competition effects an operating fraternity of the capitalist class ... so that each shares in the common loot in proportion to the size of his respective investment. But as soon as it no longer is a question of sharing profits, but of sharing losses, everyone tries to reduce his own share to a minimum and to shove it off upon another.”

How is this conflict settled, and how are conditions of 'normal' capitalist operation (that is, an adequate rate of profit) restored? With the onset of a crisis, a number of developments take place which restore normalcy: many existing establishments close down, so that a certain part of social capital ceases to function as such. The idle capital loses its value, partly through physical depreciation, but largely through being rendered idle and hence not yielding profit. Capital which is not physical means of production but is simply prospective in the form claims on profit (promissory notes on expected production and so on ) loses a great deal of its value as soon as the general rate of profit (and hence the expected rate of profit) declines.

Prices begin to decline, and rather steeply in many instances, so that the value of commodity capital in society as a whole also declines sharply. 'With declining prices of commodities, the elements of fixed and circulating capital decline in value. The disturbance of the normal price relations on account of the onset of crisis interferes with and halts the process of reproduction of capital. Capitalists who are unable to recover their invested capital because of the decline in prices of the commodities that they sell obviously cannot reconvert their capital into means of production on the same scale as before. Further, their existing capital, emhodied in various means of production, also lose a good deal of their value. As many capitalists find themse1ves unable to repay their debts, a chain of bankruptcies follows. The credit system collapses. Meanwhile, the decline in capital values and the wave of bankruptcies would lead to thousands and thousands of workers being laid off.

Edit with WPS Office

The net effect of all this would be to reduce the total value of capital stock, to make urgent (after the crisis had been in operation for some time) the replacement of means of production, and to reduce wages. The rate of profit would thus be raised and even restored to its pre-crisis level. In effect," ...stagnation of production would have prepared-within capitalistic limits-a subsequent expansion of production".

It is thus quite clear that (a) Marx views the tendency for the rate of profit to fall as a source of capitalist economic crises, and (b) He sees the crises themselves as the means by which the profit rate is restored and renewed capitalist expansion is made possible.

*****